# మనసు స్పర్శ

- జె.సుధ

ఈరోజు అభిరాం వస్తున్నాడు. ఎయిర్‌పోర్టుకు వెళ్ళాలి. రోజుకంటే ముందరే మెలకువ వచ్చింది. టైం నాలుగున్నర అయింది. ఈయన మంచి నిద్రలో ఉన్నారు. మంచం దిగి ప్రక్క గదిలోకి వెళ్ళాను. ఆర్తి అడ్డదిడ్డంగా నిద్రపోతోంది. దాని ముఖం మీద వెంట్రుకలు సరిచేసి, రగ్గు కప్పి, హాల్‌లోకి వచ్చాను. కిటికీలు తియ్యగానే శీతాకాలపు మంచుగాలి ఒక్కసారిగా ముఖానికి తగిలింది. అభిరాం గుర్తుకి వచ్చాడు. అభిరాం గురించి ఆలోచించడం నా మనస్సుకి ఒక అలవాటుగా మారింది.

ఒక సంప్రదాయ కుటుంబంలో పుట్టి పెళ్ళి అయిన స్త్రీ పరపురుషుడి గురించి ఆలోచించడం తప్పు అనుకుంటే ఆ తప్పు నేను మనఃపూర్తిగా చేస్తున్నాను అని ఒప్పేసుకుంటున్నాను.

మొట్టమొదట అభిరాంని మా పెళ్ళిచూపులలో చూశాను. మనిషి కాస్త సైలెంట్‌గా, బిడియంగా, అందరిలోకి ప్రత్యేకంగా కనబడ్డాడు. అదేంటి?! నేను పెళ్లికొడుకుని కదా చూడాలి. అది మానేసి చుట్టుప్రక్కల జనాల మీద అభిప్రాయాలు ఏర్పరచుకుంటున్నాను. ఏమిటి?

నిజమే మరి! ఈ పెళ్ళిచూపులు ఒక లాంఛనప్రాయం మాత్రమే. అన్నీ అందరికీ నచ్చేశాయి. అటు, ఇటు పెద్దలు పెళ్ళికి రెడీగా ఉన్నారు. పెళ్ళిచూపులు, ఎంగేజ్‌మెంట్ అన్నీ అదేరోజు. అందం, కట్నం, చదువు-జీతం, ఆస్తి, హోదా ముఖ్యంగా జాతకాలు అన్నీ సరిపోయాయి.

పెళ్ళి, జీవితం, అసలు టోటల్‌గా ప్రపంచం మొత్తం మగవాడి ఏంగిల్ నుండి మాత్రమే చూడబడుతుంది. అందుకు నా జీవితం ఏం భిన్నంకాదు! ఆడపిల్ల జీవితంలో పెళ్ళి అనే టర్నింగ్ పాయింట్‌తో తండ్రిని మించి నిర్ణయం తీసుకునే వాళ్ళు ఎవరుంటారు? అక్కడినుండి భర్త అభిప్రాయాలకి తల ఊపుతూ 'మీ ఇష్టం' అనే రాజముద్రను వెయ్యడం అలవాటు చేసుకోవాలి.

ఈయన అభిరాంని పరిచయం చేసినప్పుడు చేతులు జోడించి కళ్లతోనే అభినందనలు తెలుపుతూ చిన్న చిరునవ్వు నవ్వాడు. అప్పటి మా పరిచయం అంతే. మా పెళ్ళి అయిన కొత్తలో అతను మా ఇంట్లోకి రావడం పూర్తిగా తగ్గించేశాడు. అసలే బిడియస్తుడు అందులో మా ఏకాంతానికి భంగం కలిగించకూడదు కదా! ఎపుడు వచ్చినా, ముందుగా ఈయన పదిసార్లు ఫోన్‌చేసి పిలిస్తే ఇవ్వాళ రేపు అంటూ ఎప్పుడన్నా భోజనానికి వచ్చేవాడు. ఆరోజు వంట కాస్త వళ్ళు దగ్గర పెట్టుకుని చేసేదాన్ని. అలా అభిరాం అభిరుచులు, అలవాట్లు ఈయన ద్వారా నాకు తెలిశాయి.

వాళ్ళు ఇద్దరూ ఎప్పుడు కలసినా బయటికి వెళ్ళేవారు. ఇంట్లోనే ఉండే వాళ్ళ మధ్య అన్నిరకాల టాపిక్‌లు నడిచేవి. నా పని టీ అందించడం. అప్పుడప్పుడూ సినిమా టాపిక్ మీద అవును, కాదు టైపులో నాలుగు ముక్కలు మాట్లాడడం అంతే. మా వారితో ఎంత చుట్టరికం, మరెంత స్నేహం ఉన్నా అధిక ప్రసంగం గాని, అతి చనువు చేసుకోవడం కానీ చేసేవాడు కాదు. అతడి ప్రతి కదలికలో మర్యాద ఉట్టిపడుతూ ఉండేది. "వాడు వస్తేచాలు అలా లోపలికి పారిపోతావు ఏంటి? మాట్లాడకపోతే పోయావు. కనీసం వచ్చి కూర్చో. ఇంటికి వచ్చినవాళ్ళని అలా అమర్యాద చేయకూడదు" అని ఈయన నాతో చాలాసార్లు అన్నారు.

అప్పటినుండి నేను కూడా అప్పుడప్పుడూ సినిమాలకి, ఎగ్జిబిషన్లకీ వెళ్లడం, చిన్నచిన్న విషయాల మీద నా అభిప్రాయాలు చెప్పడం చేసేదాన్ని. మొత్తం మీద అంత రిజర్వ్‌డ్ మనిషిని మాట్లాడించడం కష్టమే అయ్యేది. అతడి మనసులో ఏముందో అర్థం అయ్యేది కాదు.

ఎప్పుడూ పెదిమలు విడివడకుండా కళ్లలో మాత్రమే ప్రతిఫలించే నవ్వు. ఆ నవ్వు వెనుక ఏ ఆలోచన ఉందో అని నాకు కుతూహలంగా ఉండేది. ఎదుటివారి ఇబ్బందిని ఆలోచించకుండా ఇరుకున పెట్టేసే చెడ్డగుణం ఈయన దగ్గర ఉంది. ఒకరోజు అభిరాంని పెళ్ళిచేసుకోమని ఒక 'ఉచిత సలహా' ఇచ్చారు. అంతటితో ఆగిపోయేది. "చూడరా! అప్పుడే మా పెళ్ళి అయి ఏడాది దాటింది. స్వర్గం ఎక్కడో లేదు. నువ్వు మిస్ అవుతున్నావు. ఇంకా ఆలస్యం చేస్తే ఏ అమ్మాయీ నిన్ను ఓకే చెయ్యదు. అది మన మగజాతికే అవమానకరం" అంటూ మొదలుపెట్టి "నువ్వు అన్నీ చెప్పు. మగవాడి జీవితానికి పెళ్ళి ఎంత ముఖ్యమో?" అంటూ అందులోకి నన్ను కూడా లాగారు. అయిపోయింది. ఇద్దరం ఇరుక్కుపోయాం. అభిరాం ముఖం కందగడ్డలా మారింది. అతడి కళ్లల్లో ఒక్క క్షణం ఏదో అర్థంకాని భావం కనబడింది. నేను దాన్ని పట్టుకోలేకపోయాను. ఆ మరుక్షణమే అతడు తేరుకుని ఒక నవ్వు నవ్వేశాడు.

ఆరోజు రాత్రి ఈయన్ని అడిగాను. "అభిరాం ఎవరినైనా ప్రేమించాడా. భగ్న ప్రేమికుడా?" అని.

"ఆ! వాడి మొహం. సరిగ్గా మాట్లాడడమే చేత కాదు. వాడికి అంత సీన్ లేదు" అంటూ కొట్టిపారేశారు.

నాకు అయితే అనుమానంగానే ఉంది. ఇలా సైలెంట్‌గా ఉండేవాళ్లని అస్సలు అంచనా వెయ్యలేం. వాళ్ళ మనస్సులో ఏముందో బ్రహ్మదేవుడికి అయినా తెలియదు.

★ ★ ★

ఋతువులు మారుతూనే ఉన్నాయి. ప్రకృతిలో ప్రతి చెట్టూ, చేమ మళ్ళీ మళ్ళీ చిగురించి, పుష్పించి, కొత్త జీవితానికి ఆహ్వానం పలుకుతూనే ఉన్నానయి. కానీ నా జీవితంలోకి మాత్రం వసంతం ఇంకా కదిలిరాలేదు. కోయిల కూయలేదు. ప్రకృతి ధర్మం నాలో ఏ మార్పులూ తీసుకురాలేదు. డాక్టర్‌ని ఆశ్రయించక తప్పింది కాదు. పరీక్షలు, స్కానింగ్‌లు, బోలెడంత డబ్బు, శ్రమ, ఖర్చు అయిన తరువాత తేలిన విషయం ఏమిటి అంటే?! లోపం నాలోనే ఉంది. ఎప్పటికి తల్లిని కాలేని శాపం నా పుట్టుకతోనే వచ్చింది. అమ్మ అని పిలిపించుకునే యోగం ఈ జన్మకి లేదు. ఇంత అందమైన రూపాన్ని ఇచ్చి, నాకు గర్వం పెంచి, ఎక్కడ దెబ్బ కొట్టాలో అక్కడే కొట్టాడు ఆ భగవంతుడు. ఈ నిజం నన్ను కృంగదీసింది. ఆయనకి ముఖం చూపించలేకపోయాను.

ఆయన పరిస్థితీ అంతే. షాక్ అయ్యారు. నాతో మాట్లాడడం పూర్తిగా మానేశారు. నన్ను తప్పించుకుని తిరిగారు. సమాజంలో ఒక మగాడిగా నిరూపించుకునే అవకాశం నా ద్వారా ఆయన కోల్పోయారు. ఈ అపరాధభావం నన్ను నిలువని

య్యడం లేదు. ఆయనకి మరో పెళ్ళి చేసుకునే తెగింపు ఆ భగవంతుడు ఇవ్వాలని కోరుకునేదాన్ని.


'మోసపోయాను'' అన్న ఫీలింగ్ ఆయన ప్రతి కదలికలో కనబడేది. ఇంట్లో గడ్డకట్టిన నిశ్శబ్దం. ఒకళ్ళ ఎదుట ఒకళ్లం పడలేకపోయేవాళ్లం. అసలు మేము భార్య భర్తలమేనా అన్న అనుమానం కలిగేది.

కలిసి అడుగు వెయ్యాలి కదా. అయినా ఇప్పుడు మించిపోయింది ఏంలేదు. మీకు నచ్చిన పాపనో, బాబునో దత్తత తీసుకోండి. ఒక అనాథకి జీవితాన్ని ఇచ్చే అవకాశం మీకు ఆ భగవంతుడు కల్పించాడు అని ఎందుకు అనుకోకూడదు'' అన్నాడు. ఈయనకి కోపం వచ్చింది. నాకు ఆశ చిగురించింది. ఆయనకి అహం అడ్డుపడింది. అదేమాట పైకి అనేశారు.

"ఎవరో కని పారేసిన దరిద్రాన్ని నేను తలకి ఎత్తుకోలేను. నాకు అంతటి విశాలహృదయం లేదు'' అని ఖచ్చితంగా చెప్పేశారు.

నా ఆఖరి ఆశ అణగారిపోయింది. దారులు అన్నీ మూసుకుపోయాయి. ఈ సంఘటన తరువాత అభిరాం మీద గౌరవం మరింత పెరిగింది.

జీవితం మీద గొప్ప అవగాహన ఉన్న మంచి మనిషి. ముఖ్యంగా ఆడదాన్ని అర్థం చేసుకునే మనసున్న మనిషి. నా ఆలోచనల్ని చదివినట్టే ఉంది అతడి ప్రవర్తన. నా మనసు పూర్తిగా కృతజ్ఞతతో నిండిపోయింది. నాకు మానసిక ధైర్యాన్ని ఇచ్చిన అభిరాం మళ్ళీ మమ్మల్ని మనుషుల్లోకి కలపడానికి చాలా కష్టపడ్డాడు.



తల్లిని కాలేని లోపానికి నా ప్రమేయం లేకపోయినా, ఈయన కనీసపు మానవత్వం అన్నా చూపలేకపోవడం నన్ను చాలా కృంగదీసింది. ఎవ్వరికీ చెప్పుకోలేని బాధ, కడుపులో మెలిపెట్టేది.

చాలాకాలం ఈ విషయం బయట పడకుండా చూడడానికి విశ్వప్రయత్నం చేశాం. ఆరునెలలు ట్రైనింగ్ కని ఢిల్లీ వెళ్ళి వచ్చిన అభిరాం ముందు డ్రామా ఆర్టిస్టులు లాగా ముఖానికి నవ్వు పులుముకుని గొప్పగా నటించాం. అభిరాం కంటపడడానికి నా సర్వశక్తులు కూడదీసుకోవలసి వచ్చింది. నిప్పులాంటి నిజాన్ని అరచేతిలో దాచడానికి ప్రయత్నించాం. కానీ అది చేతిని కాల్చుకుని మరీ బయటికి వచ్చింది. ఆరోజు నేను అభిరాంలో కొత్త యాంగిల్ని చూశాను.సమస్యని, దానికి ఉన్న పరిష్కార మార్గాన్ని చాలా చక్కగా ఎనలైజ్ చేశాడు. "లోపం ఎవరిది? అన్నది ఇక్కడ ప్రశ్నకాదు. నీలో లోపం లేదు కాబట్టి తప్పు అంతా ఆమెపై నెట్టేసి చేతులు దులిపేసుకున్నావు. అదే లోపం నీలో ఉంటే ఆమె ఖచ్చితంగా ఇలా ప్రవర్తించేదికాదు. నీలోపం తన గుండెల్లో దాచుకుని, నీలోనే ఒక కొడుకుని చూసుకుని ఉండేది. సుఖాన్ని, ఆనందాన్ని కలిసి అనుభవించినప్పుడు కష్టాలలో కూడా



## విరహం

'ఆరోగ్యమే మహాభాగ్యం' అంటారు కదా. అయితే తారలు షూటింగ్స్‌తో బిజీగా ఉండి చాలా పీలవుతుంటారు. ఎందుకంటే షూటింగ్స్ హడావిడిలో ఆరోగ్యాన్ని లెక్కచేయక తర్వాత అనారోగ్యం పాలవుతారు. ఇప్పుడు కింశర్మ కూడా అలాగే అనుకుంటోంది. మొన్నామధ్య ఓ ప్రోగ్రాంకి అటెండ్ అయిన కింశర్మ తెల్లవార్లూ డ్యాన్స్ చేసి తెల్లారక చాలా అనారోగ్యంతో బాధపడింది. యువరాజ్ విరహం ఆమెని ఇలా చేసిందని మరో వర్గం కామెంట్ చేస్తున్నారు.

ఇప్పుడిప్పుడే నిజం మా ఇద్దరి మనసులలో జీర్ణం అవుతోంది.

మనకు లేని దానిమీద మోజు ఎక్కువ. ఎన్ని సంపదలు ఉన్నా లేనిది రాదు అని తెలిసినా ఎదురుకోలేని ఆశ, తపన జీవితాల్ని కాల్చేస్తుంది. ఆయన తన ఉద్యోగం, ప్రమోషన్ అంటూ బిజీ అయ్యారు. నాకూ ఏదో ఒక వ్యాపకం ఉండాలి కదా. 'ఫ్యాషన్ డిజైనింగ్' కోర్సులో చేరాను.

ఉన్నట్టుండి ఈయన అభిరాం 'పెళ్ళి' వార్తని మోసుకొచ్చారు. "అమ్మాయి అందంగా ఉంది, బోలెడంత ఆస్తి, మంచి చదువు. అన్నిటికంటే ముఖ్యం వాడికి నచ్చింది. అదృష్టవంతురాలు. వారంరోజులలో పెళ్ళి. చూశావా! వీడి స్నేహం. ఒక్క మాట అన్నా నాతో చెప్పలేదు. పిన్ని ఫోన్ చేస్తేగానీ విషయం నాకు తెలియలేదు. అసలు ముందు వీడినిరానీ చెబుతాను" అన్నారు.


అభిరాం కంటపడగానే "ఏదిరా! అమ్మాయి ఫోటో? నా పెళ్లి చూపులకు నిన్ను వేసుకుని వెళ్ళాను కదా. నాకు కాబోయే భార్యని ముందుగా నీకే కదా చూపించాను. కనీసం నీ పెళ్ళికి అయినా నన్ను పిలుస్తావా లేదా?" అంటూ నిలదీశారు.

ఈయన కాస్త శాంతించిన తరువాత నేనే వివరాలు అడిగాను. "అమ్మాయి నచ్చిందా?"అంటే "నచ్చలేదు అనడానికి కారణాలు లేవు. మన ఊహలకి తగ్గ మనిషి ఈ భూ ప్రపంచం మొత్తం మీద ఉండరు. ఒకవేళ ఉన్నా, వాళ్ళు మనకి తారసపడరు. ఈ పెళ్ళితో పెరిగిన బాధ్యతని నేను సక్రమంగా నిర్వర్తించగలిగితే చాలు" అన్నాడు.

ఉలిక్కిపడటం నా వంతయింది. కదిపితేచాలు మాటలతో ఇలా పాకులిస్తాడేంటి? ఇతగాడిని అంచనా వెయ్యడం కష్టం.

అభిరాం-మహతిల వివాహం ఘనంగా జరిగింది. ఆడపెళ్ళివారి సంపద వాళ్ళు చేసిన మర్యాదలలో అడుగడుగునా కనిపించింది. ఆలస్యంగా అయినా అభిరాం ఒక ఇంటివాడు అయినందుకు మాకు చాలా తృప్తిగా ఉంది. మహతి అదృష్టాన్ని అభినందించకుండా ఉండలేకపోయాను.

అయితే ఎంతటి అదృష్టాన్ని అయినా ఎడంకాలితో తన్నేసే శక్తి అహానికి ఉంది. అభిరాం, మహతిల మధ్య ఏం జరిగిందో తెలియదు గానీ కొత్త దంపతుల్లా అస్సలు లేరు. ఆ అమ్మాయి అసలు పుట్టింటి నుండి అభిరాం దగ్గరకు రానేలేదు. జీవితం మీద మంచి అవగాహన ఉన్న అభిరాం జీవితం సమస్యల వలయం అయింది. ఆ అమ్మాయి పెళ్ళి, భర్త జీవితం కంటే కెరీర్‌కి ఎక్కువ విలువ ఇచ్చింది. దానికి తోడు చదువుకున్నదాన్ని అన్న అహం. ఒక్క మెట్టుకూడా దిగి రాలేదు. ఎందరు సర్దిచెప్పడానికి ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది.




అవసరం లేనిచోట అదృష్టం ముందరే ఉంటుంది. మహతి ప్రెగ్నెంట్ అని తేలింది. దాంతో సమస్య మరింత క్లిష్టతరం అయింది. అభిరాం అబార్షన్‌కి అస్సలు ఒప్పుకోలేదు. జీవితం మీద బొత్తిగా అవగాహన లేని మహతి, పిల్లల బాధ్యత ఏం తీసుకోగలదు? దానికంటే ఆదిలోనే తుంచెయ్యడం మంచిది అని నాకూ అనిపించింది.

ఈయన అయితే కోపంతో అరిచారు. "నీకు విలువ ఇవ్వని మనిషిని నువ్వు ఎందుకు పట్టుకుని ప్రాకులాడడం. ఇప్పుడు పిల్లో, పిల్లాడో పుడితే వాళ్ళ భవిష్యత్ ఏమిటి? నాకు పిల్లలు వద్దు అంటున్న మనిషికి బలవంతంగా ఆంటకట్టడం భావ్యం కాదు" అన్నారు.

ఈ విషయంలో అభిరాం చాలా మొండివట్టు పట్టాడు. ఆఖరికి తల్లిమాట కూడా వినలేదు. అసలు అంత మొండిమనిషిని నేను ఎక్కడా చూడలేదు. ఇందరిమాట వినని మనిషి నా మాటకి విలువ ఇస్తాడు అని గ్యారంటీ ఏంటి?

అయితే ఒక ఆశ మాత్రం ఇంకా మిగిలింది. నవమాసాలు మోసి కన్న ఆ పసికూనని చూసిన తరువాత అయినా పరిస్థితులలో మార్పు వస్తుంది అని, ఆ దంపతుల అభిప్రాయ భేదాలు మరచి ఒకటి అవుతారు అని అనుకునేవాళ్లం.

మహతి ఆడపిల్లకి జన్మనిచ్చింది. కానీ పరిస్థితులలో ఎటువంటి మార్పూ లేదు. హాస్పిటల్ నుంచి ఇంటికి వస్తూనే స్టేట్స్‌లో జాబ్ ఆఫర్స్ వెతకడంలో బిజీ అయింది.

మూడునెలలు తిరిగేసరికి పిల్లని అభిరాంకి అప్పచెప్పి విదేశాలకి ఎగిరిపోయింది. పాపని దక్కించుకున్నాడే గానీ కోర్టు బయట సెటిల్‌మెంట్‌తో అభిరాం జీవితం మొట్టమొదటి మెట్టు మీదికి వచ్చింది.

ఈయనకి అభిరాం ప్రవర్తన కొరుకుడు పడడం లేదు. "ఆడదే అక్కరలేదు అనుకుని వెళ్ళిపోయినప్పుడు మగవాడు వీడికి ఎందుకు ఇంత పంతం, చంటిబిడ్డ బాధ్యత తీసుకుని చాలా మూర్ఖంగా ప్రవర్తించాడు. జీవితాన్ని చేతులారా నాశనం చేసుకుంటున్నాడు. అసలు ఈ మహతి కాకపోతే ఇంకో సుగతి" అన్నారు.

మా కష్టాలలో మా వెనుక కొండంత అండగా నిలబడిన మనిషికి మేం కూడా ఏదన్నా చెయ్యాల్సిన సమయం వచ్చింది. నా బాధ్యత నన్ను తట్టిలేపింది.

అదే విషయాన్ని ఆయనతో అన్నాను. స్నేహి

తుడిగా ఆయన ధర్మాన్ని గుర్తుచేశాను. పాప బాధ్యత మనం తీసుకుని అభిరాంకి మళ్లీ పెళ్ళి ఎందుకు చెయ్యకూడదు అని నిలదీశాను.

"నన్ను వాడిదగ్గరకి ఏ ముఖం పెట్టుకుని వెళ్ల మంటావు? ఒకసారి వాడి ముందరే నేను నోరుజారాను. బిడ్డ బాధ్యత నువ్వు తీసుకుంటాను అంటే నాకు ఎటువంటి అభ్యంతరం లేదు'' అన్నారు.

మొట్టమొదటిసారి ఈయన పాజిటివ్‌గా మాట్లాడారు. నాలా తల్లిమనసు నిద్రలేచింది. మనస్సులోనే ఈయనకి కృతజ్ఞతలు తెలుపుకున్నాను.

ఇంక ఆలస్యం చెయ్యదలచుకోలేదు. ఎలాగైనా పాప బాధ్యత నేను తీసుకుని అభిరాం కొత్త జీవితం ఆరంభించేలా చేయాలి. అయితే ఎలా?

ఏ పాపం కోసం తన సర్వస్వం వదులుకున్నాడో, ఆ బిడ్డని నాకు ఇవ్వమని ఏ హక్కుతో అడగను? ఎలా ఒప్పించను?? ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత దాన్ని ఎలాగైనా సాధించాలి. అభిరాం ఇంటికి వెళ్లేసరికి అభిరాం తల్లి చంటిపిల్లతో అవస్థలు పడుతున్నారు. నన్ను చూడగానే ఆవిడకి ఏడుపు ఆగలేదు.

"కొడుకు, కోడలు పిల్లాపాపలతో కాపురం చేసుకుంటుంటే చూసి ఆనందించే తలరాత నాకు లేదు. ఈ వయస్సులో ఈ బాధ్యత మోయవలసి వస్తోంది. ఇప్పుడేమో అదేదో కంపెనీకి ఐదు సంవత్సరాలకి కాంట్రాక్టు సంతకం చేశాడుట. ఆ పని మీద దేశాలు పట్టిపోతాను అంటున్నాడు. నేను ఏం చెయ్యను? తల్లి, తండ్రి ఇద్దరూ బ్రతికి ఉండికూడా ఇది అనాథ అవుతోంది. అప్పుడు పిల్లకావాలని పట్టు పట్టినవాడు ఇప్పుడు అదే పిల్లని వదిలేసి పోతాను అంటున్నాడు. వీడి మనస్సు ఇంత బండ రాయి అని అనుకోలేదు'' అంటూ చాలా బాధపడ్డారు.

అభిరాం పరిస్థితి అందుకు భిన్నంగా ఏం లేదు. మాసినగడ్డం, లోతుకిపోయిన కళ్ళు, మనిషి చిక్కి సగం అయ్యాడు. అతడి మనసుని అర్థం చేసుకునే వాళ్ళు ఒక్కళ్ళూ లేరు. సందట్లో సడేమియాలా నాలాంటి స్వార్థపరులు తప్ప.

ఉండబట్టలేక ఈయనే నోరువిప్పారు. "పాప బాధ్యత మేం తీసుకుంటాం. నువ్వు మళ్ళీ పెళ్ళిచేసుకో. ఇక్కడ ఇంతమంది నీకోసం ఆరాటపడుతూ ఉంటే నువ్వు దేశాలు పట్టి తిరుగుతాను అంటావేమిటిరా? అసలు ఎవరిని అడిగి ఆ కాంట్రాక్టు మీద సంతకాలు చేశావు? మేం అందరం చచ్చాం అనుకున్నావా?'' అంటూ ఈయన రూట్‌లోనే దులిపేశారు.

అయితే అదే చలనం లేని మనిషి, అదే మొండితనం.

మారుమాట్లాడకుండా చంటిబిడ్డని తెచ్చి నాకు అందించేశాడు.

గులాబీ మొగ్గలాంటి ఆ పసికందుని ఆర్తిగా నా గుండెలకి హత్తుకున్నాను. చట్టం ప్రకారం దత్తత తీసుకోవడానికి రెండునెలలు పట్టింది. ఈలోగా అభిరాం ప్రయాణం కూడా దగ్గర పడింది. ఒకటి మాత్రం నిజం. అభిరాం నాకు జీవితాన్ని ఇచ్చాడు. భగవంతుడే అడ్డుపడ్డ నా మాతృత్వానికి భగీరథుడే అయ్యాడు. సమాజంలో తల్లిగా ఒక ఉన్నతమైన స్థానం కల్పించాడు.

ఆరోజు అభిరాంకి సెండాఫ్ ఇవ్వడానికి ఎయిర్ పోర్టుకి వెళ్లాం. నాచేతుల్లోని పాపని ఒక్కక్షణం ఎత్తుకుని తిరిగినాకు అందించి, చేతులు జోడించాడు.

అతడి కళ్లల్లో చిన్నతడి. పెదవులపై అదే చిరునవ్వు. నాలో కృతజ్ఞతా భావం కళ్లలో నీళ్ళు తెప్పించింది. ఇంటికి తిరిగి వస్తూ ఉంటే నాకు ఒక విషయం అర్థం అయింది. ఈ ప్రపంచం మొత్తం మీద రీజనింగ్‌కి అందని పదార్థం ఏదన్నా ఉంది అంటే? అది మనసు మాత్రమే. ఇన్నిరోజులు అభిరాం మనసు లోతుల్ని తరచిచూడాలి అని పిచ్చి ప్రయత్నం చేశాను. ఇప్పుడు నాకు ఆ అవసరం లేదు.

అందరూ మొండివాటంగా భావించే ఆ 'మనసు స్పర్శ' నాకు తెలుస్తూనే ఉంది. అది గాలిలో పూల పరిమళంలా ఎంత దూరం అయినా వెంటాడుతూనే ఉంటుంది. ఆరోజు మొదలు ఎదుటే ఉండే అభిరాం ఎదలోకి వెళ్లాడు. మనస్సు పూజా పీఠం అయింది. ఆ గుడిలో దీపం వెలిగింది.

* * *

అభిరాం నా మీద ఉంచిన నమ్మకాన్ని నేను వమ్ము చెయ్యలేదు. ఆర్తిని పెంచడం ఒక ఛాలెంజ్‌గా తీసుకున్నాను. సుమతీ, వేమన శతకాలు నేర్చుకున్నాను.

ఆర్తికి సంబంధించిన ప్రతీ మార్పు ఒక అపురూప జ్ఞాపకంలా ఫోటోలు, క్యాసెట్ల రూపంలో, భద్రపరుచుకున్నాను. నా చిట్టితల్లి మనసులో ఏ చిన్న కోరిక కలిగినా అది తీర్చడానికి నేను ఎప్పుడూ రెడీగా ఉన్నాను.

ఈ అందమైన ప్రపంచంలోకి అది వేసే ప్రతీ అడుగుని ఆత్మవిశ్వాసం, నమ్మకంతో నింపాలి. మానవత్వపు విలువలు నేర్పి, మానసిక పరిపక్వత సాధించిన పరిపూర్ణ స్త్రీగా ఆర్తిని తీర్చిదిద్దాలి.

అదే నా జీవిత లక్ష్యం. ★

## మొబైల్ ఫోన్ చేసే మేలు

ఇటీవల 15 ఏళ్ళ పిల్లల్లో పొగతాగే అలవాటు బాగా తగ్గిందట. మొబైల్ ఫోన్స్ వాడకం వల్లనే అది సాధ్యమైందని బ్రిటన్‌లో జరిగిన ఓ రీసెర్చి సర్వేలో వెల్లడైంది. 1996లో 28 శాతం మంది పిల్లలు పొగతాగితే 2003నాటికి ఆ సంఖ్య 15శాతానికి పడిపోయిందిట. ఇక గతంలో ముగ్గురు ఆడపిల్లల్లో ఒకరు పొగతాగితే ఇప్పుడు నలుగురిలో ఒక్కరు మాత్రమే ఆ పనిచేస్తున్నారట. అదే కాలవ్యవధిలో ఎక్కడో ఒకరిద్దరు పిల్లల నుంచి 73శాతం మంది మొబైల్ ఫోన్స్ వాడడం పెరిగిందట. ఈ మధ్య మనదేశంలో కూడా పిల్లలు మొబైల్ ఫోన్స్ తెగ వాడుతున్నారు. మరి సిగరెట్ల గిరాకీ కూడా ఎక్కడా తగ్గినట్టు కనిపించడం లేదు. దీని భావమేమి తిరుమలేశ?!.

## జార్‌లో సూర్యుడు

ఇటీవల అమెరికాలోని ఓక్‌రిడ్జ్ నేషనల్ యూనివర్సిటీలోని శాస్త్రజ్ఞులు ఒక జార్‌లో సూర్యుడ్ని సృష్టించడం జరిగిందిట. ఒక జార్‌లో 'నెయిల్ పాలిష్ రిమూవర్(అసిటోన్)'ని పోసి దానిలోకి శబ్దతరంగాలని పంపారుట. అసిటోన్ బుడగల్ని ఈ శబ్దతరంగాలు ఛేదించినప్పుడు వాటి విస్ఫోటనమే తీవ్రతరమైన కాంతిపుంజాలని విరజిమ్మిందిట. ఆ బుడగల ఉష్ణోగ్రత పదిమిలియన్ల డిగ్రీల సెంటీగ్రేడ్ ఉందిట. సూర్యుడి కేంద్రంలోని ఉష్ణోగ్రత కూడా అంతేనట.

**-తటవర్తి**

